క్లుప్తంగా

పీజీ విద్యార్థుల ప్రతిభ



బహుమతులతో పీజీ విద్యార్థులు

గోదావరిఖనిటౌన్: శాతవాహన యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఇటీవల నిర్వహించిన శాతవాహన ఆరోహణ–2024 కార్యక్రమంలో భాగంగా స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలకు చెందిన ఎంబీఏ విద్యార్థులు ప్రతిభ చూపారు. కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ ఆవరణలో గురువారం రాత్రి జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో బిజినెస్ క్విజ్ విభాగంలో అక్షిత, నితీశ్, సోఫియా మొదటి బహుమతి, ఎలక్యూషన్ విభాగంలో రంగు నితీశ్ మొదటి బహుమతి, రోల్ ప్లే విభాగంలో మధుతేజ్ రెండో బహుమతి, గ్రూప్ డ్యాన్స్ విభాగంలో నదియా, నిఖిత, సారిక, రమ్య, అనూష, శ్వేత బృందం మొదటి బహుమతి సాధించారు. అలాగే శాతవాహన యోధ యంగ్ మేనేజర్ అవార్డును సోఫియా గెలుచుకుంది. విజేతలకు శాతవాహన ఆరోహణ–2024 కన్వీనర్ డాక్టర్ ఇ.మనోహర్, యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రంగ ప్రసాద్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ రమాకాంత్, అధ్యాపకులు సురేశ్‌కుమార్, రవి, ప్రసాద్, సావిత్రి, సల్మా, అజీజ్, రమేశ్, అజయ్, యాదయ్య అభినందించారు.

అంతర్ జిల్లా చెక్‌పోస్టు సందర్శన



వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్

రామగుండం: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం, ఇతరత్రా ఓటర్లను ప్రలోభపెట్టే ఏ రకమైన వస్తువులను అక్రమంగా తరలిస్తే వాటిని అడ్డుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రధాన రహదారుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్టును అంతర్గాం తహసీల్దార్ వనగంటి రామ్మోహన్‌రావు సందర్శించి పోలీసులకు, అధికారులకు పలు సూచనలు సలహాలిచ్చారు. ప్రాజెక్టు మీదుగా ప్రతీరోజు రాకపోకలు సాగించే వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో అంతర్గాం ఎస్సై బోయ వెంకట్ సిబ్బంది ఉన్నారు.

ఎల్‌ఐసీ భవన నిర్మాణానికి భూమిపూజ



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్

గోదావరిఖనిటౌన్: ఎల్‌ఐసీ సొంత భవన నిర్మాణానికి పట్టణంలోని టీచర్స్‌కాలనీలో శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమానికి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.జగన్నాథ్ హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. సంస్థ జోనల్ మేనేజర్ ఎల్.కె. శ్యామ్‌సుందర్, చీఫ్ ఇంజనీర్ ఎంఎంపీ శ్రీనివాస్‌రావు, సీనియర్ డివిజన్ మేనేజర్ ఎస్‌వీ ప్రసాదరావు, రామగుండం బ్రాంచి మేనేజర్ నందిగం శ్రీనివాసరావు, ఏబీఎం నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



సుల్తానాబాద్: సుల్తానాబాద్ శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి. పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. చక్రస్నానం, పుష్పయాగం నిర్వహించారు. ఆలయ అర్చకులు సౌమిత్రి వేణుమాధవ్, శ్రావణ్‌కుమార్, కమిటీ చైర్మన్ పల్లా మురళి, శరత్, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య, పుష్పలత పాల్గొన్నారు.

ఆలయ హుండీ చోరీ

ఓదెల: మండలంలోని కొలనూర్ భక్తాంజనేయస్వామి దేవస్థానం హుండీలోని డబ్బులు చోరీకి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీ పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లారు. గతంలో కూడా హుండీని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించి గ్రామశివారులోని పంటపొలాల్లో పడవేశారు. దొంగలను పట్టుకొని ఆలయాల ఆస్తులను కాపాడాలని గ్రామస్తులు పోలీసులను కోరుతున్నారు.

మూతపడిన మంచినీటి శుద్ధి కేంద్రాలు

- ఎన్టీపీసీ సీఎస్సార్ నిధులతో నిర్మాణం
- వినియోగంలోకి తీసుకురావాలని ప్రజల వేడుకోలు



సాయి సేవాసమితి సమీపంలో మూతపడిన వాటర్ ప్లాంట్

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం సంస్థ సీఎస్సార్ నిధులతో నిర్మించిన మూడు మంచి నీటి శుద్ధి కేంద్రాలు నిర్వహణ లేకపోవడంతో మూతపడిపోయాయి. సంస్థ ప్రభావిత, పునరావాస ప్రాంతాల ప్రజలకు మంచి నీరు అందించేందుకు కార్పొరేషన్ అన్నపూర్ణకాలనీలో, న్యూపీకే రామయ్యకాలనీలో, నర్రాశాలపల్లెలో, మేడిపల్లి సెంటర్ సాయిసేవా సమితి సమీపంలో నాలుగు మంచి నీటి శుద్ధి కేంద్రాలను నిర్మించింది. ప్రస్తుతం అన్నపూర్ణకాలనీ దుర్గయ్యపల్లె ప్రభుత్వ పాఠశాల సమీపంలోని మంచినీటి శుద్ధి కేంద్రం మాత్రం ప్రజలకు తాగునీరు అందిస్తుంది. మిగతా మూడు వాటర్ ప్లాంట్లు అలంకారప్రాయంగా ఉన్నాయి.

సాయి సేవాసమితి సమీపంలోని వాటర్‌ప్లాంట్‌ను పునరుద్ధరిస్తే మేడిపల్లి సెంటర్, భీమునిపట్నం, ఆటోనగర్‌తో పాటు పలు ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందే అవకాశాలు ఉన్నాయి.

నర్రాశాలపల్లెలోని వాటర్ ప్లాంటు నిర్వహణ ఖర్చులు లేకపోవడంతో మూతపడి పోయింది. న్యూపీకే రామయ్యకాలనీలోని వాటర్ ప్లాంట్ సైతం నిర్వహణ ఖర్చులు మున్సిపల్, ఎన్టీపీసీ సంస్థలు మంజూరు చేయకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

పునరుద్ధరిస్తే తాగునీరు అందుబాటులోకి..

ఎన్టీపీసీ సంస్థ సీఎస్సార్ నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్ల నిర్వహణకు మున్సిపల్, ఎన్టీపీసీ సంస్థ సీఎస్సార్ నుంచి నిర్వహణ ఖర్చులకు నిధులు విడుదల చేయకపోవడంతో ప్లాంటు నిర్వహణ లేక మూతపడిపోయాయి. వేసవికాలం రానున్న క్రమంలో మంచినీటి శుద్ధి కేంద్రాలను పునరుద్ధరించి ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు వేడుకుంటున్నారు.

క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

రామగిరి: ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావు ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు స్థానిక సెక్యూరిటీ కార్యాలయంలో క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తం 183 క్వార్టర్లు ఖాళీ ఉండగా, ఫ్రెష్ అలాట్‌మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కోసం 91 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. కౌన్సిలింగ్‌కు 32 మంది ఉద్యోగులు హాజరు కాగా 27 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్‌మెంట్ లెటర్స్ ఇస్తామని ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి తెలిపారు. పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, డీవైపీఎం గుర్రం శ్రీహరి, యూనియన్‌ల ప్రతినిధులు ఎంఆర్‌సీ రెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు పనుల పరిశీలన



ఓసీపీ-2లో పర్యటిస్తున్న కార్పొరేట్ సర్వే జీఎం

రామగిరి: ఆర్జీ–3 ఏరియాలోని ఓసీపీ–1, 2లో శుక్రవారం కార్పొరేట్ సర్వే జీఎం జైనుల్లాబద్దీన్ పర్యటించారు. ప్రాజెక్టుల్లో జరుగుతున్న పనులను, ప్రాజెక్టుల ప్రణాళిక పటాన్ని పరిశీలించారు. మొదటిసారి వచ్చిన సందర్భంగా జీఎం కార్యాలయంలో సర్వే అధికారులు, ఉద్యోగులు సర్వే జీఎంను సన్మానించారు. ప్రాజెక్టు అధికారులు ఎస్.రాధాకృష్ణ, కె.రాజేందర్, మేనేజర్ కేవీ రామారావు, ఏరియా సర్వే అధికారి డి.జనార్ధన్‌రెడ్డి, వివిధ గనుల సర్వే అధికారులు జీఎల్ రాజు, డి.యానందిశెట్టి, నారాయణ, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాపాలనలో ప్రతి ఒక్కరికీ న్యాయం



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో ప్రతిఒక్కరికీ న్యాయం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 42వ డివిజన్‌లో చేపట్టిన రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రజల ఇబ్బందులు గమనించి రోడ్డు వేస్తున్నామన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ప్రజలను కలిసి డివిజన్‌లోని సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మేయర్ బంగి అనిల్‌కుమార్, కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్, నాయకులు మహంకాళి స్వామి, పాతిపెల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నూకాంబిక జాతర పోస్టర్ ఆవిష్కరణ

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని బర్మా, శ్రీలంక, కాందీశీకుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీనూకాంబిక పోచమ్మ తల్లి జాతర పోస్టర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు మాట్లాడుతూ ఏప్రిల్ 8న టీటీఎస్ అంతర్గాంలో ఉన్న నూకాంబిక పోచమ్మ తల్లి ఆలయం వద్ద వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు ముర్గేషన్ రాజేశ్, ఇండిబిల్లి రవీందర్, కడియాల సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, ఆనంద్, నాగమయ్య, శ్రీనివాస్, లోకనాథం, నరేశ్ పాల్గొన్నారు.

దుర్గామాత పూజల్లో ఎమ్మెల్యే

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా సివిల్ విభాగం న్యూఫిల్టర్‌బెడ్ ఫైవింక్లయిన్ సమీపంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయంలో రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్, అధికారులు నాగేశ్వర్‌రావు, వరప్రసాద్, వసంతకుమార్, యుగేందర్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

గోదావరిఖనిటౌన్: స్థానిక పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద గల జమా మసీద్‌లో స్టేట్ హజ్ కమిటీ మెంబర్ 49వ డివిజన్ కార్పొరేటర్ సన ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్, గోదావరిఖని టౌన్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



అభినందిస్తున్న కరస్పాండెంట్, తదితరులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని రైజింగ్ సన్ స్కూల్ విద్యార్థులు సాఫ్ట్‌బాల్ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరులో 23న జరిగే పోటీల్లో పాల్గొనేందుకు గడ్డం మహీధర్, శివ తరుణ్, వినయ్ ఎంపికయ్యారని పీఈటీ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ సయద్ అహ్మద్ అభినందించారు.

యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులు

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్ గ్రామంలోని యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ తెలిపారు. ఈనెల 13న గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ జిల్లాస్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థులు జి.వంశీ, బి.అవినాష్, డి.అభినయ్, పి.తనూష్, బి.సాయి అక్షయ్, ఎస్.తనూష్ అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 23, 24వ తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఇస్మాయిల్ పేర్కొన్నారు.

సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా



మాట్లాడుతున్న సీఐ ఎస్.వెంకటేశ్వర్లు

రామగిరి: యువత గంజాయికి బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని మంథని సీఐ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. రామగిరి పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా అనుచిత పోస్టులు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి మత్తులో నేరాలు చేసి జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి రవాణాకు సంబంధించి సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎస్సై కె.సందీప్ కుమార్ ఉన్నారు.

జీవో 22ను అమలు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కోల్‌సిటీ: కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ రద్దుచేసి, గత ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి అమలు చేయాలని సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ డిమాండ్ చేశారు. గోదావరిఖని శ్రీనగర్ కాలనీలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ కార్యాలయంలోని అధికారులకు శుక్రవారం నాయకులు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 73 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న సుమారు 1.20 కోట్ల మంది కార్మికుల కనీస వేతనాల సవరణ చేసి, అతి తక్కువగా కనీస వేతనాలు నిర్ణయించిందని వాపోయారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, ఎండీ యాకూబ్, సీహెచ్ శ్యామ్, కె.మల్లేశ్, కె.రాజకుమార్, టి.రవీందర్, పురుషోత్తం, అర్జున్, రమేశ్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అందరికీ అవగాహన అవసరం



మాట్లాడుతున్న డాక్టర్ దయాల్‌సింగ్

కోల్‌సిటీ: క్షయవ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జీజీహెచ్ ఆస్పత్రిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ అశోక్, డీపీఎం సురేందర్, ఆస్పత్రి ఆర్ఎంవో అప్పారావు, డాక్టర్లు ప్రశంస, అలేఖ్య, మాధురి, టీబీ విభాగం సూపర్‌వైజర్ టి.గోపికృష్ణ, కౌన్సిలర్లు పల్లెర్ల రమేశ్, కట్కూరి శంకర్, శ్రావణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

టీబీపై అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్: ప్రజలందరూ టీబీపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్‌లు అనురాగ్, నిషి క్రిస్టినా అన్నారు. శుక్రవారం ముందస్తుగా టీబీ డే అవగాహన సదస్సును మండల కేంద్రంతో పాటు పాఠశాలలో నిర్వహించారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సంతోష్, ఎస్‌టీఎస్ సురేందర్, ఎస్‌టీఎల్ ఎస్.సంపత్, సూపర్‌వైజర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

మంథని: ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా మంథనిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీబీపై అవగాహన కల్పించారు. వైద్యురాలు శివాని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయులు శైలజ, భరత్‌రెడ్డి, సూపర్‌వైజర్ వరలక్ష్మి ఉన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

మంథని: అనేక సేవా కార్యక్రమాలతో పేదవాడికి అండగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ తూము రవీందర్ అన్నారు. మంథని ప్రాంతానికి చెందిన 35 మందిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి విజన్ కేర్ చార్టర్డ్ అధ్యక్షుడు, ఇంటర్నేషనల్ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ పూదరి దత్తాగౌడ్ ద్వారా 30, క్లబ్ మెంబర్‌షిప్ చైర్మన్ సతీశ్‌కుమార్ 4, అబ్దుల్ వాసే ద్వారా మొత్తం 35 మందిని ఆపరేషన్ కోసం తరలించినట్లు పేర్కొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



అవగాహన ర్యాలీలో తహసీల్దార్ రజిత

ధర్మారం: త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ రజిత కోరారు. ధర్మారం మండల కేంద్రంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తన ఓటును సద్వినియోగం చేసుకోవాలని నినాదాలు చేశారు. ఎస్సై సత్యనారాయణ, మండల విద్యాధికారి ఛాయాదేవి, కార్యదర్శి లక్ష్మణ్‌బాబు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చర్యలు

కాల్వశ్రీరాంపూర్: త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని, పీడీ చట్టం అమలు చేయనున్నట్లు సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సీఐ పరిశీలించారు. మారుమూల ప్రాంతాల్లో, సమస్యాత్మక గ్రామాల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఎస్సై ఓంకార్‌యాదవ్‌కు వివరించారు.

కేంద్ర పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి



కార్యకర్తలతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి

రామగుండం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బీజేపీ కార్యకర్తలు ప్రతీ పౌరుడికి తెలియజేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి సూచించారు. శుక్రవారం అంతర్గాం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలను కలిసి పార్టీ స్థితిగతులపై చర్చించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. మద్దిర్యాలకు చెందిన మాజీ ఎంపీటీసీ లగిశెట్టి తిరుపతి, గోలివాడకు చెందిన గాదం రాజశేఖర్ తదితరులు బీజేపీలో చేరారు. పాలకుర్తి జెడ్పీటీసీ, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, నాయకులు బోడకుంట జనార్దన్, బర్పటి నారాయణ, బాణాల స్వామి, తమ్మనవేణి మల్లేశ్, బాలసాని సత్తయ్యగౌడ్, మాడ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

గోదావరిఖని: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ శ్రేణులు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం రామగుండం కార్పొరేషన్‌లోని 50 డివిజన్లు, పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో గ్రామాలకు అధ్యక్షులను నియమించారు.

రొంపికుంటలో ఉచిత వైద్యశిబిరం

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంటలో ఎన్టీపీసీ సీఎస్‌ఆర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పరీక్షలు చేసి మందులు అందజేశారు. డాక్టర్ అభిలాష్, లక్ష్మిప్రసన్న పాల్గొన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించిన సీఎస్‌ఆర్ హెచ్‌ఆర్ సహాయ అధికారి యుగంధర్ రావుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రైవేటు పాఠశాలకు షోకాజ్ నోటీస్

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని ఎల్‌బీనగర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం డిపార్ట్‌మెంటల్ నిబంధనలను ఉల్లంగించి 21న 3వ తరగతి విద్యార్థి మేకల పునీత్‌ను ఉపాధ్యాయుడు కర్రతో దారుణంగా కొట్టారు. ఈ కారణంగా శుక్రవారం డీఈవో డి.మాధవి ఆదేశాల మేరకు రామగుండం మండల విద్యాధికారి సంపత్‌రావు ద్వారా పాఠశాలకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు.

సమ్మెటివ్ అసెస్‌మెంట్ సవరించాలి

పెద్దపల్లిరూరల్: సమ్మెటివ్ అసెస్‌మెంట్–2 టైంటేబుల్ గందరగోళంగా ఉందని, దాన్ని సవరించాల్సిన అవసరముందని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్, గండు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను అయోమయంలో పడేసేలా ఉన్న టైంటేబుల్‌ను పునఃపరిశీలించాలన్నారు.

ఒకరికి మూడురోజుల జైలు

గోదావరిఖని: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుపడిన వ్యక్తికి మూడురోజుల జైలుశిక్ష విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులకు దొరికిన సిద్దేశ్వర్ తల్వార్‌ను శుక్రవారం సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. కాగా మూడురోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు రామగుండం సీఐ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

ట్రినిటి విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ట్రినిటి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు శుక్రవారం చందపల్లిలోని మినీ హైడల్ (జలవిద్యుత్) కేంద్రాలను సందర్శించారు. ఎలక్ట్రికల్ విభాగం విద్యార్థులకు జలవిద్యుత్ ఉత్పత్తి జరిగే తీరుపై ఏఈ వాణి అవగాహన కల్పించారు. అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగనేశణ్, నటరాజన్, వంశీ పాల్గొన్నారు.

ప్రాధాన్యం ఇవ్వని పార్టీలకు గుణపాఠం

మంథని: జనాభా ప్రకారం మాదిగ సామాజిక వర్గానికి సరైన ప్రాధాన్యం ఇవ్వని పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్తామని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు మంథని లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని మూడు రిజర్వేషన్ ఎంపీ స్థానాలను కాంగ్రెస్ మాల సామాజిక వర్గానికి కేటాయించి మాదిగలకు అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు మంథని కరుణకృష్ణ, అక్కపాక సంపత్, మంథని సంపత్, చెన్నూరి అనిల్, బూడిద హరీశ్, అశోక్, ప్రదీప్, శివ ఉన్నారు.

పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పునరాలోచించాలి

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిత్వంపై అధిష్టానం పునరాలోచన చేయాలని దళిత ఐక్యవేదిక పార్లమెంట్ ఇన్‌చార్జి బాపయ్య, మాదిగశక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్‌సన్నీ నాయకులు పాపయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎక్కువ సంఖ్యలో మాదిగలున్న పెద్దపల్లి రిజర్వ్‌డ్ స్థానాన్ని మాదిగలకే కేటాయించాలని కోరారు. పార్టీ అధిష్టానం పునరాలోచించి మాదిగలకు ఇవ్వాలని, లేదంటే మాదిగల నుంచి తిరుగుబాటు తప్పదన్నారు. నాయకులు రవి, అంజయ్య, శ్రీశైలం, సందీప్, రాజేందర్, భూమయ్య ఉన్నారు.

మంథని నుంచి శంషాబాద్‌కు బస్సు నడపండి



డీఎంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మంథని: మంథని నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు ఏసీ డీలక్స్ బస్సు నడిపించాలని బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ శుక్రవారం స్థానిక డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. దొరగార్ల శ్రీనివాస్, నాగుల రాజయ్య, పార్వతి కిరణ్ తదితరులు ఉన్నారు.

నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం

కోల్‌సిటీ: గోదావరిఖని పరశురాంనగర్‌కు చెందిన ప్రైవేట్ ఐటీఐ మాజీ డైరెక్టర్ గడ్డి రాజకొమురయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం నేత్రదాత సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని 33వ డివిజన్ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్, ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి, రాష్ట్ర ప్రతినిధులు కే.ఎస్.వాసు, సలహాదారులు దేవి లక్ష్మీనర్సయ్య, క్రాంతి అందజేశారు.

స్వీప్‌పై విద్యార్థులకు అవగాహన



స్వీప్ ఆకారంలో విద్యార్థులు

కోల్‌సిటీ: ఓటుహక్కు సద్వినియోగం చేసుకునేలా కుటుంబ పెద్దలను చైతన్యపరచాలని విద్యార్థులను నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఆధ్వర్యంలో సప్తగిరికాలనీలోని మహాత్మా జ్యోతిబాపూలే ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం సిస్టమేటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టీసిపేషన్(స్వీప్) కార్యక్రమం నిర్వహించారు. స్వీప్ అక్షరాల ఆకారంలో విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. జ్యోతిబాపూలే ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులతోపాటు నగరపాలక సంస్థ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ పాల్గొన్నారు.